ప్రజాశక్తి
మంగళవారం 3 జూన్, 2025
5
శ్రీకాకుళం

దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ఆర్‌టిసి ఆధ్వర్యాన నిర్వహిస్తున్న హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు 22వ బ్యాచ్‌కు ఆసక్తి కలిగిన అభ్యర్థులను నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా ప్రజా రవాణా అధికారి ఆకాశపు విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 20వ బ్యాచ్ శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సోమవారం ధ్రువపత్రాలను అందజేసి అభినందించారు. లైట్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగి 21 ఏళ్లు నిండిన వారు ఇహెవి వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్‌కు అర్హులని తెలిపారు. మొత్తం శిక్షణ 40 రోజుల పాటు ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరచు కావాలన్నారు. ఫీజులు, ఇతర వివరాలకు ఈ కింది 9441161051, 7382921733 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం-1,2 డిపో మేనేజర్లు అమరసింహుడు, శర్మ, అసిస్టెంట్ మేనేజర్ రమేష్, సుమన్, శిక్షకుడు వి.ఎ.వి.రావు పాల్గొన్నారు.

పనులకొస్తే... ప్రాణాలు వదలాల్సిందేనా?

- మండుటెండలో పనులు చేస్తూ... కుప్పకూలుతున్న ‘ఉపాధి’ కూలీలు
- సేదతీరేందుకు నీడ కరువు
- రెండున్నర నెలల వ్యవధిలో ఐదుగురు మృతి

పనికి వెళ్లకపోతే పూట గడవదు. పనికి వెళ్తే తిరిగి ప్రాణాలతో వస్తామో? లేదో తెలియని పరిస్థితి ఉపాధి కూలీల్లో నెలకొంది. రెండున్నర నెలల వ్యవధిలో ఐదుగురు ప్రాణాలు వదలడం ఇందుకు ఉదాహరణ. ఒక వైపు మండుతున్న ఎండలు, మరో పక్క ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరవుతూ కుప్పకూలిపోతున్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పది నిమిషాలు బయట నిల్చోలేని పరిస్థితిలో గంటల తరబడి ఎండలోనే పనిచేస్తూ... సొమ్మసిల్లిపోతున్నారు. మరికొందరు గుండెపోటుకు గురై మృతి చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. కూలీలకు కనీసం నీడ సౌకర్యం కల్పించడకుండా పరోక్షంగా వారి ప్రాణాలు పోవడానికి కారణమవుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి, పొందూరు

జిల్లాలో 4.32 లక్షల మందికి జాబ్‌కార్డులు జారీ చేయగా, వాటిలో 3.78 లక్షల కార్డులు మనుగడలో ఉన్నాయి. మొత్తం 7.49 లక్షల మంది కూలీలకు గాను ఏడాదిలో 6.08 లక్షల మంది చురుగ్గా పనుల్లో వస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి హామీ పనులకు 2.50 లక్షల మందికి పైగా హాజరవుతున్నారు. పని జరగుతున్న ప్రాంతాల్లో ఎక్కడా టార్పాలిన్లు కనిపించడం లేదు. నీడ నిచ్చేందుకు టార్పాలిన్లు వేసవిల పనిప్రదేశాల్లో తగిన సదుపాయాలు లేక కూలీలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అధిక వేడిమి, ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఎండ వేడిమి తీవ్రంగా ఉండటంతో చెమటలు కక్కుతున్నారు. ఉదయం ఏడున్నర గంటల నుంచి పదిన్నర గంటల వరకు, సాయంత్రం మూడున్నర గంటల నుంచి ఆరు గంటలకు వరకు పనిచేయిస్తున్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పనిప్రదేశంలో కల్పించాల్సిన సౌకర్యాలను మాత్రం కల్పించడం లేదు. నీడ కోసం కూలీలే సొంతంగా పందిళ్లు వేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. మరోవైపు తీవ్రమైన ఎండల్లో రెండుపూటలా పనిచేయాల్సిందేని కూలీలపై అధికారులు ఒత్తిడి చేస్తున్నారు.

మండుటెండలోనే పనులు

2020-21 వరకు ఉపాధి హామీ పనులకు రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా టిసిఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) టెక్నాలీజిని వినియోగించేది. దేశ వ్యాప్తంగా ఒకటే విధానం ఉండాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో 2021-22 ఉంచి ఎపిని కూడా ఎన్ఐసి (నేషనల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) పరిధిలోకి తీసుకొచ్చింది. దీంతో కూలీలకు అప్పటివరకు అందుతున్న సౌకర్యాలన్నీ ఆగిపోయాయి. వేసవిలో పనికి హాజరయ్యే కూలీలకు గతంలో మజ్జిగ కోసం రోజుకు రూ.5లు చొప్పున అదనంగా చెల్లించేవారు. రెండేళ్లుగా దానినీ నిలిపేశారు. సాధారణ రోజుల్లో తాగునీటి కోసం తాగునీటి కోసం రూ.5లు చొప్పున చెల్లించే విధానం కూడా ప్రస్తుతం అమల్లో లేదు. పనిప్రదేశాల్లో కూలీలకు గతంలో నీడ కల్పించేందుకు టార్పాలిన్లు ఏర్పాటు చేసేవారు. ఇప్పడా పరిస్థితి లేకపోవడంతో మండుటెండల్లోనే చెమటలు కక్కుతూ పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే కొందరు అస్వస్థతకు గురయి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికయినా టెంట్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

మృతి ఘటనలివే...

పాతపట్నంలోని స్థానిక కొత్త దేవాంగుల వీధికి చెందిన ఎర్ర రామారావు (64) సోమవారం ఉదయం మృతి చెందాడు. పనుల సమయంలో అక్కడ మస్టర్ (హాజరుకు వేలి ముద్రలు) వేస్తుండగా కుప్పకూలి పోయాడు. కొత్తూరు మండలం మహాసింగికి చెందిన పి.వెంకటరమణ గత నెల 20న అదే మండలం కర్లెమ్మ పంచాయతీలో చేపడుతున్న పనులకు వెళ్లాడు. పనులు ముగించుకుని సాయంత్రం 5.30 గంటలకు ఇంటికి చేరాడు. కొద్ది సేపటికే కుప్పకూలిపోయాడు. ఆస్పత్రికి తీసుకువెళ్లగా అప్పటికే ప్రాణాలు వదిలాడు. అదే మండలం ఇరపాడుకు చెందిన కె.జానకమ్మ అదే గ్రామం పెద్ద చెరువులో పనులకు వెళ్లి వడదెబ్బకు గురైంది. పని చేస్తున్న చోటే స్పృహ కూలిపోయింది. తోటి కూలీలు ఆమెను ఇంటికి చేర్చిన కొద్ది సేపటికే ప్రాణాలు కోల్పోయింది. ఏప్రిల్ నెలాఖరులో సరుబుజ్జిలికి చెందిన ఓ వ్యక్తి ఉపాధి పనులు ముగించుకుని ఇంటికి వెళ్లిన తర్వాత ప్రాణాలు విడిచాడు. సరుబుజ్జిలి మండలం నందికొండ కాలనీకి చెందిన కొంచాడ రామారావు (49) ఉపాధి హామీ పనికి వెళ్లి పనిచేస్తుండగా అస్వస్థతకు గురై ఆకస్మాత్తుగా అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు.

ఎండకు తట్టుకోలేకపోతున్నాం

ఇంట్లో ఉంటే పూట ఎలా గడుస్తుందని పనుల్లోకి వస్తున్నాం. ఎండలు మండిపోవడంతో పనులు చేయంలేకపోతున్నాం. టార్పాలిన్లు లేకపోవడంతో ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండ వేడిమి, ఉక్కపోతకు భరించ లేక చెట్ల నీడ దగ్గరకు వెళ న్నాం.

- కొంచాడ లక్ష్మీనారాయణ, రాపాక (పొందూరు)

నీళ్లు మేమే తెచ్చుకుంటున్నాం

ప్రభుత్వం గతంలో మంచినీటికి డబ్బులు ఇచ్చేది. వేసవిలో మజ్జిగ కూడా ఇచ్చేవారు. ఇప్పుడు ఏవీ ఇవ్వడం లేదు. ఇళ్ల నుంచే సీసాలతో నీళ్లు తెచ్చుకుంటున్నాం. చెరువు పని చేసేటప్పుడు ఎండలకు ఎక్కువ పని చేయలేకపోతున్నాం. ప్రభుత్వం వెంటనే పరదాలు, మంచినీటి సౌకర్యం కల్పించాలి.

- తాడేల నాగరాజు, రాపాక (పొందూరు)

సమైక్యత యాత్ర ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

దేశ సమగ్రతకు ఐక్య ఉద్యమం

సిపిఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

మతసామరస్యం, దేశసమగ్రతకు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. సోమవారం సమైక్యత యాత్ర నిర్వహించారు. ఈ యాత్రను డైమండ్ పార్క్ నుంచి సూర్యమహల్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదం నశించాలని, మతోన్మాదం నశించాలని, యుద్ధోన్మాదం నశించాలని, మతసామరస్యం కాపాడాలని కోరుతూ నినాదాలు ఇస్తూ... యాత్ర కొనసాగింది. ఫహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను పట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దేశ ప్రజలంతా ఉగ్రవాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో మతసామరస్యం సమగ్రతకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ ర్యాలీలో సిపిఎం నాయకులు పి.తేజేశ్వరరావు, ఆర్.ప్రకాశరావు, కె.సూరయ్య, ఎం.సత్యం, బి.లక్ష్మి, పి.సుధాకర్, డి.చందు, డి.పార్వతీశం తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌కు గుడ్ బై చెప్పాలి

వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

ప్లాస్టిక్‌కు గుడ్ బై చెప్పండని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం వెల్లడించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు జ్యూట్ లేదా క్లాత్ బ్యాగ్‌లు వాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోటబొమ్మాళి ఎన్‌టిఆర్ భవన్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం నుంచి శ్రీకాకుళాన్ని సంపూర్తిగా విముక్తి కలిగిద్దామని, ప్లాస్టిక్ బయో డిగ్రేడబుల్ కాదని, ప్రకృతిని నాశనం చేస్తుందని అన్నారు. పశువులు, పక్షులు, జలచరాలు, మన ఆరోగ్యానికి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు హాని కలిగిస్తాయన్నారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకకుండా అవరోధన కలిగిస్తుందని, ప్లాస్టిక్ బ్యాగ్‌లు ఉన్న చోట మొక్కలు మొలకెత్తవని చెప్పారు. భూసారం దెబ్బతింటుందని, భవిష్యత్ తరాల కోసం ఇవాళే నిర్ణయం తీసుకోవాలన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మంత్రి అన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నందిగాం మండలం మొండిరాయవలస వలస, కాపుతెంబూరు, వల్లభారాయిడుపేట, టెక్కలి మండలం పాత నౌపాడ, శాసనం పంచాయతీలకు చెందిన ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు ఫీల్డ్ అసిస్టెంట్ల నియామక పత్రలు మంత్రి అందజేశారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు

జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

పెండింగ్‌లో ఉన్న అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో ఆయన అర్జీలు స్వీకరించారు. తహశీల్దార్ల వద్ద వివిధ ధ్రువీకరణ పెండింగ్‌లో ఉన్నాయని, పెండింగ్‌కు గల కారణాలు తెలియజేయాలని సూచించారు. ధ్రువీకరణ పత్రాలు జారీ చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడతారని అన్నారు. సత్వరమే ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆదేశించారు. రైస్ కార్డులు పెండింగ్‌లో ఉన్నాయని, సంబంధించిన తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివాహ ధ్రువీకరణ పత్రాలు సచివాలయల్లో పెండింగ్‌లో ఉన్నాయని, ఎంపిడిఒలు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలపై తగు చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. 87 అర్జీలు స్వీకరించగా, అందులో రెవెన్యూ, పంచాయతీరాజ్, డ్వామా, సర్వే అండ్ లాండ్ రికార్డులు, మహిళా శిశుసంక్షేమం, రిజిస్ట్రేషన్, సర్వ శిక్షా అభియాన్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ, ఎపిఇపిడిసియల్, జిజిహెచ్, తదితర శాఖలపై అర్జీలు స్వీకరించారు. ప్రధాన అర్జీలు పరిశీలిస్తే కోటబొమ్మాళి మండలం కొత్తపేట అంగన్వాడీ వర్కర్ నీలవేణిని అన్యాయంగా తొలగించారని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.అమ్మన్నాయుడు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ యూనియన్ నాయకురాలు సుధ ఫిర్యాదు చేశారు. దుప్పలవలసలో తాము కొన్న రియలేస్టేట్ ప్లాట్‌లు నిషేధిత జాబితాలో ఉన్నాయని ఫిర్యాదు చేశారు. ఎచ్చెర్ల మండలం భగీరథపురంలో కృష్ణసాగరం చెరువు మరమ్మతులు చేయాలని కోరారు. రేషన్ కార్డులు, వితంతు పింఛన్ల కోసం దరఖాలు వచ్చాయి. అర్జీలు స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్, జెడ్‌పి సిఇఒ ఎల్.ఎన్.వి.శ్రీధర్‌రాజ పాల్గొన్నారు.

వినతులను స్వీకరిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో సత్తా

జిల్లాకు చెందిన పలువురికి ఉత్తమ ర్యాంకులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ, నరసన్నపేట, పొందూరు, రణస్థలం

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు అత్యుత్తమ రాంకులు సాధించారు. ఒబిసి, ఎస్‌సి రిజర్వేషన్ కేటగిరిల్లో మరికొంత మంది మెరిశారు. ఎచ్చెర మండలం అల్లినగరానికి చెందిన బుడుమూరు విక్రం రాజాకు జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరిలో 216వ ర్యాంకు, ఒబిసి కేటగిరిలో 30వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. పొందూరు మండలం సింగూరుకు చెందిన పైడి వెంకట శ్రీవినయ్‌క్ ఓపెన్ కేటగిరిలో 334వ ర్యాంకు, ఒబిసి కేటగిరిలో 50 వ ర్యాంకు దక్కింది.

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఎచ్చెర్ల మండలం అల్లినగరానికి చెందిన బుడుమూరు విక్రం రాజా సత్తా చాటాడు. జాతీయస్థాయిలో 216వ ర్యాంకు, ఒబిసి కేటగిరీలో 30 ర్యాంకు సాధించాడు. బొంబాయి ఐఐటిలో సిఎస్‌సి బ్రాంచ్‌లో ప్రవేశం లక్ష్యంగా చెప్పాడు. తండ్రి ఉపాధ్యాయుడు, తల్లి గృహిణి. పొందూరు మండలం సింగూరుకు చెందిన పైడి వెంకట శ్రీవినయ్ జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరిలో 334వ ర్యాంకు, ఒబిసి కేటగిరిలో 50వ ర్యాంకును సాధించాడు. తండ్రి పైడి శ్రీహరి విశాఖపట్నంలోని సెంట్రల్ జైలులో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తుండగా, తల్లి కౌశల్య గృహిణి. తల్లిదండ్రులు, తాత పైడి వెంకటనరసయ్య ఇచ్చిన ప్రోత్సాహంతో తాను ఈ ర్యాంకును వెంకట శ్రీవినయ్ సాధించానని పేర్కొన్నాడు. ఐఐటి ముంబాయిలో కంప్యూటర్ సైన్స్ చదవాలన్నదే తన ఆశయమని పేర్కొన్నారు. ఐఐటిలో ర్యాంకు సాధించి సత్తాచాటిన శ్రీవినయ్‌కు గ్రామస్తులు, బంధువులు తమ అభినందనలు తెలిపారు. ఎచ్చెర్ల మండలం తోటపాలెం గ్రామ పంచాయతీ పేలవానిపేటకు చెందిన పేయల ఉద్భవ్ ఎస్‌సి కేటగిరిలో 421వ ర్యాంకు సాధించాడు. జాతీయస్థాయిలో 15159 ర్యాంక్ వచ్చింది

విక్రం రాజా

ఉత్తమ ర్యాంకులు సాధించిన మరికొందరు...

నరసన్నపేటలోని మారుతీ నగర్‌కి చెందిన బివికె చైతన్య అనే విద్యార్థి ఓపెన్ కేటగిరీలో 3551 ర్యాంకు ఒబిసి కేటగిరిలో 659 ర్యాంకు సాధించి తన సత్తా చాటారు. నరసన్నపేట నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ ఎ.రమేష్, ఎజిఎం ఐ.రమేష్ తెలిపారు. ఈదులవలస ఎపి మోడల్ స్కూల్ 10వ తరగతి వరకు చదువుకున్న కైబాడ రోహిత్ అనే విద్యార్థి జెఇఇ అడ్వాన్స్ ఫలితాల్లో ఓపెన్ కేటగిరీలో 15166వ ర్యాంకు, ఒబిసి కేటగిరీలో 3786వ ర్యాంకు సాధించారు. ర్యాంకు సాధించడంపై ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి నారాయణ కాలేజీ డిజిఎం హనుమంతురావు, ఎజిఎం ఐ.రమేష్, ప్రిన్సిపాల్ ఎ.రమేష్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు. రణస్థలం మండలం గొర్లెపేటకు చెందిన ముళ్ల రోహిత్ రామునాయుడు ఓపెన్‌లో 1692, ఒబిసిలో 293 ర్యాంకు సాధించారు. అలాగే రావాడకు చెందిన పిషిణి రమణ ఓపెన్‌లో 1791, ఒబిసిలో 313 ర్యాంకు సాధించారు. సంతబొమ్మాళి మండలం బోరుభద్రకు చెందిన మణిపాత్రుని వినయ్‌కుమార్‌కు ఇడబ్ల్యుఎస్ కేటగిరిలో 1220వ ర్యాంకు వచ్చింది. ఈయన తండ్రి సంతబొమ్మాళి ఆంధ్రజ్యోతి విలేకరిగా పనిచేస్తున్నారు. తల్లి గృహిణి.

‘ఉపాధి’ కూలి రూ.30లే...

- వైసిపి మండల నాయకుల నిర్వాకం
- అధికారులను నిలదీసిన కూలీలు

ఎచ్చెర్ల: మండల పరిధిలో వైసిపి నాయకులు బెదిరింపులకు ఉపాధి కూలీలకు రోజుకు రూ.30 కూలి అధికారులు చెల్లించడంపై కూటమి నాయకులు నిలదీశారు. వివరాల్లోకి వెళ్తే... టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు చౌదరి బాబ్జి, టిడిపి మండల అధ్యక్షులు బెండు మల్లేష్, కూటమి నాయకులు గాలి వెంకటరెడ్డి, ఫరీదుపేట ఎంపిటిసి మాజీ సభ్యులు కొత్తకోట అమ్మినాయుడు, జీరు రామారావు మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో అధికారుల తీరును ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం అవుతున్నా... మండల స్థాయి అధికారులు ఇంకా వైసిపి నాయకుల చుట్టూ తిరుగుతున్నారన్న భావం కలిచివేస్తుందని అన్నారు. ఇటీవల ఫరీదుపేటలో ఉపాధి హామీ కూలి రూ.30 వచ్చేలా కొలతలు వేసి ఇవ్వడం అన్యాయం అన్నారు. మండల స్థాయి వైసిపి నాయకులు బెదిరింపులకు భయపడి ఉపాధి కూలీలకు ఏ విధంగా అన్యాయం చేస్తారని నిలదీశారు. మండలంలోని అధికారులు వైసిపి నాయకులు ఇంటికి పిలిచేటప్పుడు ఎందుకు వెళ్లాలని నిలదీశారు. కష్టపడిన కూలీలకు తక్కువ కూలి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తొలి మూడు వారాలు రూ.200 కూలి వేసి, నాలుగో వారానికి రూ.30 వేయడం ఏమిటని ప్రశ్నించారు. సాయంత్రం డ్వామా పీడీ సుధాకరరావు నారాయణపురం కుడి కాలువ, తదితర పనులను పరిశీలించారు. విషయం తెలుసుకున్న కూటమి నాయకులు, కూలీలు పీడీ వద్దకు వెళ్లి వివరించారు. పీడీ స్పందించి ఉపాధి పనులు ఏ విధంగా చేయాలి, ఎలా కొలతలు వేసి అందజేస్తారని నియమ నిబంధనలు కూలీలు వివరించారు. కార్యక్రమంలో ఎపిడి కె.లోకేశ్వరరావు, ఎపిఒ సోబాదేవి, ఇసి సిహెచ్.నారాయణమ్మ పాల్గొన్నారు.

నిలదీస్తున్న ‘ఉపాధి’ కూలీలు

‘వెన్నుపోటు’ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఈ నెల 4న నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వైసిపి ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ కంభంపాటి రవిబాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని బొడ్డేపల్లిపేటలో ఉన్న వైసిపి నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆచరణలో అమలు కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. పాలన చేపట్టి ఏడాది పూర్తవుతున్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చనందున వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం తో చంద్రబాబుకు కనువిప్పు కలుగుతుందని ఆశిస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీలు, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అరాచక పాలనను కొనసాగిస్తుందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో రైతులు కార్మికులు అన్ని తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్రోహ దినం సందర్భంగా కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని పిలుపునిచ్చారు. వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ మహిళల ఖాతాలో వేస్తామన్న రూ.15 వేలు, ఉచిత బస్సు ప్రయాణం, 50 ఏళ్లకే పింఛను ఇలా.. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎప్పటిలోగా నెరవేరుస్తారో తెలపాలని అన్నారు. అమరావతి నిర్మాణం చేపట్టడం సంతోషమేనని, వేలకోట్ల ధనాన్ని వృథా చేయకుండా ప్రజా సంక్షేమాన్ని కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, జెడ్‌పిటిసిలు సురవరపు నాగేశ్వరరావు, లోలుగు కాంతారావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామ్, పొడుగు శ్రీను పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవిబాబు

జులై 5న జాతీయ లోక్ అదాలత్

శ్రీకాకుళం లీగల్: జూలై 5న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జూనైద్ అహ్మద్ మౌలానా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అదాలత్‌కు సంబంధిం చి వాదులు - ప్రతి వాదులు, కక్షిదారులు, బ్యాంకింగ్ సెక్టార్, ప్రభుత్వ అధికారులు ప్రతి ఒక్కరూ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియో గం చేసుకోవాలన్నారు. ఈ లోక్ అదాలత్ జిల్లాలోని అన్ని కోరుల్లో నిర్వహిస్తారన్నారు. రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులను రాజీచేసుకోవాలని పిలుపునిచ్చారు.

5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం

జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

సమీక్షిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ వెల్లడించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పపంచ పర్యావరణ దినోత్సవంపై జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేష్‌తో మొక్కలు నాటే కార్యక్రమంపై సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలను నాటే ముందుగా గోతులు చేసేందుకు స్థలాలను గుర్తించాలని మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఇ సుగుణాకరరావును ఆదేశించారు. మొక్కలు నాటే స్పాట్‌ల లోకేషన్స్ పెట్టాలన్నారు. ఎన్ని మొక్కలు నాటితే అన్ని ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ముందుగా లోకేషన్స్ ఇస్తే మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. తహశీల్దార్లు, ఎంపిడిఒలు తక్షణమే మొక్కలు ఏర్పాటు చేసే లొకేషన్స్ పంపాలని ఆదేశించారు.

జిల్లా అధికారులు ఎక్కడెక్కడ మొక్కలు నాటుతారో ఆ లోకేషన్స్ పంపాలన్నారు. ఉద్యాన వనశాఖ, వ్యవసాయం, సుడా, డిఆర్‌డిఎ, డ్వామా, మున్సిపల్ కార్పొరేషన్, మొక్కలు నాటిన తర్వాత ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జెడ్‌పి సిఇఒ ఎల్.ఎన్.వి.శ్రీధర్‌రాజ, డిఆర్‌డిఎ పీడీ కిరణ్‌కుమార్, ఎఫ్‌ఆర్‌ఒలు రాజశేఖర్ ఏడుకొండలు, డిప్యూటీ రేంజ్ అధికారి వెంకట్, రమణమూర్తి పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
I.A:50/2025 in I.A: 227/2024 in I.A: 52/2024 in H.M.O.P: 219/2023

Between:
Simhadri (Kuppili) Bhagya Sri ...Petitioner
And:
Kuppili Shanmukha Rao ....Respondent

To
Kuppili Shanmukha Rao, S/o Late Shankara Rao, Employee, R/A Pedda Korada Street, Hiramandalam, Village & Mandal, Srikakulam District.

Notice to the Respondent:

It is to Inform you that the above matter ie IA:50/2025 in IA: 227/2024 in IA: 52/2024 in HMOP:219/2023 on the file of Principal Senior Civil Judge Court AT Srikakulam District is posted to **19-06-2025** for your appearance. You are here by directed to appear before the above Court **at 10.30 AM on 19-06-2025** in person Or through advocate without fail other wise the matter will be decided in your absence.

// By order of the Court //

PALISETTI MURALI KRISHNA
ADVOCATE,
SRIKAKULAM, CELL: 9440371133.

అర్జీదారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్‌పి రమణ

51 వినతులు స్వీకరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార వేదికలో స్వీకరించే ఫిర్యాదుల పరిష్కారానికి శ్రద్ధ వహించి ఆయా ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి చట్ట ప్రకారం పరిష్కార చర్యలు చేపట్టాలని అదనపు ఎస్‌పి కె.వి.రమణ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 51 వినతులు స్వీకరించారు. వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేసి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. వృద్ధులు, వికలాంగ అర్జీదారుల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అదనపు ఎస్‌పి అధికారులను ఆదేశించారు.

వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

రైల్వే సమస్యలపై వినతి

కవిటి: నియోజకవర్గంలోని పలు రైల్వే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జెడ్‌ఆర్ యుసిసి సభ్యుడు శ్రీనివాసరావు, రైల్వే యూజర్ కమిటీ (బారువ) ప్రధాన కార్యదర్శి రత్నాల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు భువనేశ్వర్ రైల్వే జనరల్ మేనేజ్ కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.కెగాఢంగా, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ వై.ఎన్.బాబు, కమర్షియల్ మేనేజర్ డాక్టర్ పాల్‌కు సోమవారం వినతిపత్రాలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రయాణికుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో యశ్వంతపూర్- పూరి- అహ్మదాబాద్ సమతా ఎక్స్‌ప్రెస్‌లు, మందసలో విశాఖ ఎక్స్‌ప్రెస్, జాడపూడి, బారువ రైల్వేస్టేషన్లలో బ్రహ్మపూర్ - విశాఖ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని కోరారు. అదేవిధంగా ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ నార్త్ సౌత్ రెండో ఫ్లాట్ ఫామ్‌పై నాలుగు రెస్ట్ షెడ్డులు, సోంపేట రైల్వే స్టేషన్‌ల, నార్త్ సౌత్ రెండో ఫ్లాట్ ఫావ్ పై రెండు రెస్ట్ షెడ్లు నిర్మించాలని కోరారు. తమ వినతిపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. వీరితోపాటు సదానంద రౌళో పాల్గొన్నారు.

రేషన్ అందకపోతే ఫిర్యాదు చేయాలి

పాతపట్నం: మండలంలోని 47 రేషన్ డిపోలు ఉన్నాయని, వాటి ద్వారా 18,980 తెల్ల రేషన్ కార్డులు, 980 అంత్యోదయ కార్డులు ఉన్నాయని రేషన్ డిపోల్లో ప్రజలకు రేషన్ ప్రభుత్వం నిర్ణయించిన సమయంలో డీలర్లు రేషన్ ఇవ్వకపోతే వెంటనే స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని స్థానిక తహశీల్దార్ కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నుంచి 15 వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సరుకులు పంపిణీ చేయాలని, లేకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యం

ఆమదాలవలస: రాష్ట్రంలో ఎన్నికలు జరగకుండా ఖాళీగా ఉన్న మున్సిపాలిటీల్లో ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సిద్ధం కావాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో మున్సిపాలిటీ చెందిన 23 వార్డుల టిడిపి నాయకులు, కార్యకర్తలతో పార్టీ కమిటీలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమావేశానికి అత్యధికంగా టిడిపి శ్రేణులు హాజరవటం చూస్తుంటే మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం తథ్యంగా కనిపిస్తుంద న్నారు. 23 వార్డులు ఉన్న మున్సిపాలిటీని గత ప్రభుత్వం ఆరేళ్ల పాటు ఎన్నికలు జరగకుండా పట్టణ అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతా, విద్యాసాగర్, మొదలవలస రమేష్, బోర గోవిందరావు, సంపదరావు మురళీధరరావు, కణితి విజయలక్ష్మి భాయ్, కూన వెంకట రాజ్యలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

విశ్వనాథంకు పురస్కారం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

యర్ర విశ్వనాథంకు పురస్కారం

విశాఖపట్నం: శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బారువ హైస్కూల్లో పనిచేసిన హిందీ మాస్టారు యర్ర విశ్వనాథంకు విద్య, సామాజిక రంగంలో విశిష్ట సేవలకుగాను ఆ హైస్కూల్ పూర్వ విద్యార్థులు తీర ప్రాంత ఎక్స్‌ప్రెస్ పత్రిక తరుపున ఉగాది - 2025 పురస్కారాన్ని సోమవారం సాయంత్రం అందజేశారు. విశాఖ నగరంలోని మర్రిపాలెంలో గల మాస్టారి స్వగృహానికి వారంతా తరలివచ్చారు. కార్యక్రమం నిర్వాహకులు, బారువ హైస్కూల్ పూర్వ విద్యార్థి, తీర ప్రాంత ఎక్స్‌ప్రెస్ స్టేట్ బ్యూరో చీఫ్ దున్న భాస్కర్‌రావు ఉగాది పురస్కారాన్ని మాస్టారుకు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆనల వాసుదేవరావు, ఆర్.శ్రీనివాసరావు, ఆర్.రామకృష్ణ, డి.సింహాద్రి, కొత్తపల్లి జోత్స్న, కొత్తపల్లి హారిక, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు, టి. లోకనాథం, టి.గురుమూర్తి, బారువ హైస్కూల్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల సేకరణ

పలాస : కాశీబుగ్గ ఉన్నత పాఠశాల ఆవరణలో సుడా ఆధ్వర్యాన సోమవారం మండలంలోని బొడ్డపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న ఎంఐజి లేఅవుట్లల్లో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారుల ధ్రువపత్రాలను సేకరించారు. 240, 200, 150 చదరపు గజాల ప్లాట్లల్లో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఎలాట్మెంట్ కాపీతో పాటుగా ఆధార్, ఫొటోలు సేకరించారు. నగదు చెల్లించిన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చేస్తామని సుడా అధికారులు తెలిపారు. సుడా పిఒ పి.అమర్నాథ్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు మోహన్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

విజ్ఞానం.. వినోదం.. వికాసం.!

- సృజనాత్మకత పెంచేలా కార్యాచరణ
- మనోవికాసానికి ప్రత్యేక శిక్షణ
- శారీరక దృఢత్వానికి యోగా సాధన
- మహిళా పోలీస్ ఆధ్వర్యంలో శిబిరం

ప్రజాశక్తి- రణస్థలం

మహిళా పోలీసుగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ వర్ధమాన రచయిత్రిగా సమాజంలో అసమానతలపై తనదైన శైలిలో రచనలు చేస్తూ... తనకంటూ ప్రత్యేక గుర్తింపుతో రాణించడమే కాకుండా సమాజ సేవలోనూ ఎప్పుడు ముందంజలో ఉంటున్నారు బమ్మిడి అమ్మోజీ. 'అమ్ము' కలం పేరుతో ఆమె రాసిన రాతల్లో ఆర్ద్రత ఉండటమే కాదు.. అమ్మగా ముగ్గురు అనాథ పిల్లల్ని అక్కున చేర్చుకొని వారి అలనా పాలన చూస్తున్నారు. ఇవే కాకుండా సామాజిక బాధ్యతగా పిల్లల్లో శారీరక మానసిక ఎదుగుదలకు కృషి చేసేందుకు నెలరోజుల పాటు 'ఎ వన్ బాలవికాస్' పేరుతో వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నారు.

మే 2 నుంచి జూన్ 4 వరకు

మే 2 నుంచి జూన్ 4 వరకు కొనసాగుతున్న ఈ శిబిరంలో యోగా సాధన, మెడిటేషన్, ప్రాణాయామం నేర్పించడంతో పాటు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన, హెల్ప్‌లైన్ నెంబర్స్, బాల్యవివాహాల అనర్థాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మద్యపానం, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు తదితర ఎన్నో అంశాలను సున్నితంగా పిల్లలకు వివరిస్తున్నారు. వారాంతంలో ప్రత్యేక అతిధులతో ప్రత్యేక శిక్షణ ఇప్పించడం, క్విజ్ పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు పెడుతూ గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్నారు. తెలుగుభాషపై మమకారంతో

యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

వేసవి శిబిరంలో కూడా పురాణ ఇతిహాసాల నుంచి ఒక్కొక్క పాత్రను పరిచయం చేయటం, పిల్లలతో సొంత వాక్యాల్లో కథలు చెప్పించడం చేయిస్తున్నారు.

ఫీజు మొత్తం సేవా కార్యక్రమాలకే..

ఇలా ప్రతిరోజు జరిగిన అంశాలపై 33 రోజులు జరిగిన శిక్షణను ఒక పుస్తక రూపంలో తీసుకొస్తామని అమ్మోజీ చెబుతున్నారు. సాహిత్యంలో ఎన్నో జాతీయస్థాయి అవార్డులు అందుకున్న అమ్మోజీ తానాగేయ తరంగాలకు కూడా గతంలో ఎంపికయ్యారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ అటు వృత్తితో పాటు ఇటు వ్యాపకంలోను సమానంగా రాణిస్తున్నారు.

ఈ శిక్షణ శిబిరంలో నామమాత్రం ఫీజు పెట్టి వచ్చిన మొత్తాన్ని కూడా ట్రస్ట్ వాళ్లకి అందజేస్తున్నారు. టెక్కలి మండలం పోలవరానికి చెందిన అమ్మోజీ కొన్నాళ్లు పాత్రికేయ రంగంలో పనిచేశారు. అనంతరం రణస్థలం మండలం కోష్ట గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం అక్కడే నివాసం ఉంటున్నారు. ఈ శిబిరంలో నేర్పిస్తున్న అంశాలు విద్యార్థుల మాటల్లో తెలుసుకుందాం.

సొంతంగా కథలు రాస్తున్నాను

తాను 9వ తరగతి చదువుతున్నాను. యోగాసాధనలో మూడుసార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరపున మొదటి స్థానంలో పాల్గొన్నాను. సెలవుల్లో సమయం వృధా కాకుండా ఈ శిబిరం ఎంతగానో సహకరించింది. ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. సొంతంగా కథలు రాస్తున్నాను.

- సంపతిరావు ఆశిష్, సత్య సాయి విద్యా విహార్, రామకృష్ణాపురం

సాధన చేయడం సంతోషంగా ఉంది

ఈ శిబిరంలో నేర్చుకున్న శ్లోకాలు మా ఇంటి దగ్గర చెబుతున్నాను. నాతో పాటు మా తమ్ముడు కూడా వస్తున్నాడు. తల్లిదండ్రులను గౌరవించడం, పెద్దలను గౌరవించడం, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించడం, వారికి తోడుగా ఉండటం ఇలాంటి ఎన్నో విషయాలు ఈ శిబిరంలో నేర్చుకున్నాం. అందరితో కలిసి ఇలా సాధన చేయటం సంతోషంగా ఉంది.

- బి.తుజశ్రీ, బి.మోహిత్ రామ్, పతివాడపాలెం

మెడిటేషన్‌తో ఏకాగ్రత పెరుగుతోంది

తాను, మా తమ్ముడు ఈ వేసవి శిబిరానికి వస్తున్నాం. రోజు మెడిటేషన్ చేయటం వల్ల ఏకాగ్రత పెరుగుతోంది. రోజంతా ప్రశాంతంగా ఉంటుంది. యోగా ప్రాక్టీస్ వల్ల త్వరగా నిద్రపోయి ఉదయం కూడా త్వరగా లేస్తున్నాం. ఇంట్లో కూడా ఇంతకుముందులా అల్లరి చేయడం లేదు. అమ్మకు ఇంటి పనుల్లో సహకరిస్తున్నాం.

- ఎస్.కీర్తి శ్రీ, ఎస్.రిషికేష్, రణస్థలం

అందరికీ ఉపయోగపడాలని..

ఈ వేసవి శిబిరానికి 42 మంది విద్యార్థులు వస్తున్నారు. నేను నేర్చుకున్న అంశాలను ఎక్కడికో వెళ్లి చెప్పే కంటే చుట్టుపక్కల ఉన్న వాళ్ళకి తెలియజేయాలని ప్రారంభించాం. ఇందులో ఒక్కరు మారినా ఈ శిబిరం సత్ఫలితాన్ని ఇచ్చినట్టే. నాకు అన్ని విధాలుగా సహకరిస్తున్న కోష్ట గ్రామస్తులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు. అవకాశం ఉంటే తర్వాత కూడా కొనసాగిస్తాం.

- బమ్మిడి అమ్మోజీ, శిక్షణా శిబిరం నిర్వాహకురాలు

ప్రశాంతంగా ఉంది

మొదట్లో ఆసనాలు వేసేటప్పుడు కష్టంగా అనిపించేది. రానురాను అలవాటయ్యే కొద్దీ కొత్త ఆసనాలు నేర్చుకుంటున్నాం. ప్రాణాయామం చేయటం వల్ల ప్రశాంతంగా ఉంటోంది. ఏ పని చేసినా ఇంట్రెస్ట్ కలుగుతుంది. చిన్నచిన్న విషయాలకి కోప్పడడం తగ్గింది. నిద్ర లేచేటప్పుడు, నిద్రపోయే ముందు భోజనం చేసేటప్పుడు ఇలా చెప్పాల్సిన ఎన్నో శ్లోకాలు నేర్చుకున్నాం.

- ఎస్.యశస్విని, ఎస్.దీక్షిత్

శక్తి యాప్ కోసం తెలుసుకున్నాం

ఈ శిబిరంలో హెల్ప్‌లైన్ నెంబర్స్, సైబర్ నేరాలపైన స్కిట్ రూపంలో క్లాసులు చెప్పారు. వాటి వల్ల ఆన్‌లైన్‌లో ఎలాంటి మోసాలు జరుగుతున్నాయో తెలుసుకున్నాం. ఆపదలో ఉన్నప్పుడు పోలీస్ వాళ్లను శక్తి యాప్ ద్వారా ఎలా కాంటాక్ట్ అవ్వాలి, ముఖ్యంగా అమ్మాయిలు బయట ఎంత జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి ఎన్నో విషయాలు మా చెల్లి, నేను పూర్తిస్థాయిలో నేర్చుకున్నాం.

- పి.హారిణి, పి.లాస్య

ఎల్ఎన్‌పురం డిపో వద్ద సిగ్నల్స్ కోసం వేచిఉన్న కార్డుదారులు

రేషన్ పంపిణీలో సర్వర్ మొరాయింపు

ప్రజాశక్తి- లావేరు

రేషన్ దుకాణాల్లో రేషన్ పంపిణీని ప్రభుత్వం జూన్ 1న రాష్ట్ర వ్యాప్తంగా అట్టహాసంగా పున:ప్రారంభించింది. సోమవారం మండలంలో పలుచోట్ల సర్వర్లు పని చేయకపోవడంతో డీలర్లు, కార్డుదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. గంటల కొద్దీ రేషన్ డిపో వద్దనే పడిగాపులు కాశారు. దీంతో రోజంతా పనులు మానుకొని డిపోల వద్దనే పడిగాపులు కాసే పరిస్థితి తెచ్చారని పలువురు కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వర్ పని చేయక తాము ఇబ్బందులు పడుతున్నామని అధికారులు సర్వర్ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డీలర్లు కోరుతున్నారు.

బాధ్యతలను చేపడుతున్న హెచ్‌ఎం వాగ్దేవి

ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- పొందూరు

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత, బాధ్యత ఉపాధ్యాయ లోకానికి ఉందని, నాణ్యమైన శాస్త్రీయ విద్యను అందించాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం.వాగ్దేవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత భావనలు లేని, ఆర్థిక అసమానతలు లేని, శాస్త్రీయ సమాజ నిర్మాణానికి విద్యాలయాలు కేంద్రాలు కావాలని ఆయన అన్నారు. ముందుగా లావేరు మండల విద్యాశాఖ అధికారిణిగా పనిచేస్తూ శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేసి బదిలీపై పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా ఎం.వాగ్దేవి బాధ్యతలను చేపట్టారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, రాష్ట్ర కౌన్సిలర్ ఉమాశంకర్, లావేరు మండల ప్రధాన కార్యదర్శి త్రినాధరావు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తిపై ఫిర్యాదు

పలాస : తన వ్యక్తిగత ప్రతిష్టతకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్‌రావు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే గౌతు శిరీషకు, కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణకు సోమవారం ఫిర్యాదు మేరకు తన వ్యక్తిగత సహాయ కుడుకి ఓ అపరిచిత వ్యక్తి ఫోన్ నంబరు 9346343608తో డిఎస్‌సి దరఖాస్తుదారులకు ఫోన్లు స్తూ... ఉపాధ్యాయ పోస్టులు ఇప్పిస్తామని, అందుకు గాను ముందుగా రూ.2100 ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని చెబుతున్నారని అన్నారు. ట్రూ కాలర్‌లో ప్రసాద్ అని వస్తుందన్నారు.

కార్మికుల సంక్షేమ చట్టం అమలు చేయాలి

ప్రజాశక్తి- కొత్తూరు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కన్వీనర్ పనస రమేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండలంలోని కర్లెమ్మ పంచాయతీ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. పెండింగ్ క్లయిమ్‌లు పరిష్కరించాలన్నారు. ఎన్నికల్లో టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లకు నిధులు చెల్లించాలన్నారు. కార్మిక సంఘం నాయకులు శ్రీను, ఆదినారాయణ, రమణ, రాము పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రమేష్

రూ.వంద కోట్లతో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే కూన రవికుమార్

బూర్జ: బూర్జ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు రూ.100 కోట్లతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఇందుకోసం నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దపేట గ్రామ సచివాలయం వద్ద బిసి కార్పొరేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన మహిళకు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏ గ్రామంలోనైనా అభివృద్ధి జరగకపోతే ఆ గ్రామంలోని నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. మహిళల ఆర్థిక స్వాలంబన కోసం స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చేందుకు సిఎం ఆ దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ అనేపు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, ఎంపిడిఒ తిరుపతిరావు, తహశీల్దార్ వై.వి.పద్మావతి, ఇఒపిఆర్‌డి విజయలక్ష్మి, మండల ఎఒ శ్రీనివాసరావు, ఐకెపి ఎపిఎం బాబురావు, టిడిపి మండల అధ్యక్షుడు సీతారాం బాబు నాయుడు, నీటి సంఘాల అధ్యక్షులు కడగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

వజ్రపుకొత్తూరు : సరుకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిరీష

పారదర్శకంగా సరుకుల పంపిణీ

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

పారదర్శకంగా రేషన్ సరుకులు పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలంలోని గురుడుభద్ర రేషన్ డిపోలో రేషన్ సరుకులు పున:పంపిణీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో సరుకులు అందించకుండా ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. కానీ, కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అనూకూలమైన సమయంలో నెలకు 15 రోజులు రేషన్ సరుకులు అందించాలని డీలర్లకు ఆదేశించిందన్నారు. దీంతో వంద శాతం లబ్ధిదారులకు రేషన్ అందించేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సీతారామ్మూర్తి, డిటి బి.మురళీకృష్ణ, డీలరు ఈశ్వరరావు, టిడిపి నాయకులు సూరాడ మోహనరావు, ఎ.ఉమామహేశ్వరరావు, పి.సాంబమూర్తి, రాపాక శాంతమూర్తి, కె.గణపతి, ఆదినారాయణ పాల్గొన్నారు.

పలాస : మండలంలోని మాకన్నపల్లిలో రేషన్ షాపును ఎమ్మెల్యే పున:ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి, డిప్యూటీ తహశీల్దార్ గిరి, టిడిపి నాయకులు విఠల్‌రావు, కుత్తుం లక్ష్మణ్‌కుమార్, ఢిల్లీరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

ప్రజాశక్తి- పలాస

నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారిస్తున్నామని, తమ సమస్యలను గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తే తక్షణమే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించి 15 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాకముందే వంశధార శివారు భూములకు సాగునీరు అందించామని చెప్పారు. ఇప్పటికే వంశధార కాలువలు, చెరువులు, గెడ్డలు, గుంటలో నీరు పుష్కలంగా నిల్వ ఉందన్నారు. ఖరీఫ్ ప్రారంభం నుంచి చివరి వరకు వంశధార నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రతి వార్డులో కుళాయిల ద్వారా నీరు సరఫరా చేస్తామన్నాఉ.

సిఎం సహాయ నిధి అందజేత

ముఖ్యమంత్రి సహాయ నిధి కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకుంటుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 14 మందికి రూ.8.71 లక్షల విలువైన సిఎం సహాయ నిధి చెక్కులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన వైద్య అవసరాలకు పేదరికం అడ్డు కాకూడదన్న ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిఎం సహాయ నిధుల ద్వారా వేలాది కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అనారోగ్య బారిన పడి ఆర్థికంగా చితికి పోయి కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సిఎంఆర్‌ఎఫ్ సహాయం కొండంత అండ నిలుస్తుందన్నారు.

వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శిరీష

'వెన్నుపోటు' పోస్టర్ల ఆవిష్కరణ

పలాస : స్థానిక వైసిపి కార్యాలయంలో వెన్నుపోటు దినం పోస్టర్‌ను వైసిపి నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు దువ్వాడ రవి కుమార్, మాజీ ఎంపిపి బత్తిన హేమేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, వైసిపి అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన, పిఎసిఎస్ మాజీ చైర్మన్, పైల వెంకటరావుచిట్టి, జి.మోహనరావు పాల్గొన్నారు.

పోస్టర్ల పంపిణీ

టెక్కలి : ప్రజలను కూటమి ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని వివరిస్తూ... ఈ నెల 4న నిర్వహించనున్న వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వైసిపి నాయకులు కోరారు. మండలంలోని నర్సింగపల్లి, అక్కవరం, బొప్పాయిపురం, పరశురాంపురం, శాసనాం, భూరగాం పంచాయతీల్లో సోమవారం గ్రామాల్లో పర్యటించి పోస్టర్లను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా వంచించిందో వివరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సర్పంచ్‌లు రౌతు జయమోహన్, సత్తారు సత్యం, వెంకినాయుడు. కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్థానిక కమ్యూనిటీ భవనంలో ఎమ్మెల్సీ వెన్నుపోటు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, వార్డు కౌన్సిలర్లు ప్రదీప్, జగన్, కౌన్సిలర్ ప్రతినిధులు నీలపు ఢిల్లీ, చాట్ల తిరుపతి, పిలక సంతోష్, ప్రత్తి అన్వేష్, కాళ్ల సత్యం, సాలీనా గాంధీ పాల్గొన్నారు.

పోస్టర్లను పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

వెన్నుపోటు దినం విజయవంతం చేయాలి

ఆమదాలవలస: అబద్ధపు హామీలతో మోసపూరిత మాటలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు అన్నారు. సోమవారం పట్టణంలోని తన కార్యాలయం వద్ద నిర్వహించిన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈ నెల 4న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయంలో ఏడాదిలోనే రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన కొనసాగుతుందన్నారు.వెన్నుపోటు దినం కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

రాము (ఫైల్)

సోంపేట : పట్టణంలోని సీతారాంపేట వీధికి చెందిన రేల్ల రాము (55) అనే తాపీ మేస్త్రి కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురై బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టానికి చెందిన రాము కి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవల ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ప్రయివేటు బ్యాంకులో రూ.ఆరు లక్షలకు పైగా అప్పు తెచ్చాడు. సక్రమంగా పనులు లేకపోవడంతో బ్యాంకు లోన్ తీర్చలేకపోవడంతో వారి ఒత్తిడి అధికమైందని తెలిపారు. దీనికి తోడు ఇంటి సమస్యలు చుట్టుముట్టడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో వీధి శివారులోని బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బావిలో రాము మృతదేహన్ని చూసిన స్థానికులు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు బోరు మన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ లవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యర్రయ్యను అరెస్టు చేసిన పోలీసులు

గంజాయితో వ్యక్తి అరెస్టు

టెక్కలి రూరల్: టెక్కలి సమీపంలోని ఒలియా సాగరంలో సోమవారం పోలీసులు వాహనాల తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో భాగంగా గంజాయి కలిగి ఉన్న యర్రయ్యను అరెస్టు చేశామని సిఐ విజయ్ కుమార్ తెలిపారు. నిందితుడు టెక్కలి ఆది ఆంధ్రావీధికి చెందిన వ్యక్తి అని అన్నారు. ఆయన వద్ద నుంచి 620 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. 2023లో ఒకసారి గంజాయితో ఎర్రయ్య పట్టుబడినట్లు తెలిపారు.

కంప్యూటర్ ఆపరేటర్‌కు రిమాండ్

పొందూరు: పొందూరు తహశీల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ సువ్వారి సన్యాసిరావుకు పొందూరు జ్యుడిషియల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు సోమవారం ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఇటీవల కార్యాలయంలో గల బాత్‌రూంలో తన అవసరాలు తీర్చుకోవాడానికి వెళ్లిన మహిళా ఉద్యోగినిని తన సెల్‌ఫోన్‌లో వీడియో చిత్రీకరించడంపై ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం సన్యాసిరావుకు పొందూరు సిహెచ్‌సిలో వైద్యపరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపర్చగా ఆయనకు 14రోజులు రిమాండ్‌ను విధించారు.

ప్రహరీ కూల్చివేతపై ఫిర్యాదు

పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ వరిధి కాశీబుగ్గ డిగ్రీ కళాశాల రోడ్డు హీరో షోరూం ఎదురుగా గత 50ఏళ్ల క్రితం నిర్మించిన ప్రహరీని మదన్ మోహన్ పండా అనే వ్యక్తి కూల్చేశారని తాళాను మన్మథరావు కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 1974-76లో కాశీబుగ్గ బ్రహ్మణవీధికి చెందిన త్రినాథపండా వద్ద తన తాతయ్య తాళాసు శ్రీరాములు 82 అడుగులు స్థలాన్ని కొనుగోలు చేశారని అన్నారు. ఆయన మృతి చెందిన తరువాత వారసత్వ ఆస్తిగా ఆ స్థలం తనకు సంక్రమించిందని మన్మథరావు తెలిపారు. న్యాయం కోసం ఆన్‌లైన్ ద్వారా కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

పండగలా ఏడాది పాలన

శ్రీకాకుళం సిటీ : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో జూన్ 4న జనసేన పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో పండుగలా నిర్వహించాలని జనసేన రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ అధిష్టానం పిలుపు నేపథ్యంలో బుధవారం ఉదయం కూటమి ప్రభుత్వ విజయాన్ని పండుగలా నిర్వహించాలన్నారు.

వేసవి వైజ్ఞానిక శిబిరాలు

కొత్తూరు: స్థానిక శాఖాగ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్ ఫోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. గ్రంథాలయాధికారి టి.ఇందిర, ఎఎన్ఎం బాలామణి పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న నాగబాబు

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి- పొందూరు

జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం కలిగి ప్రమాదంలో మృతి చెందిన మండలం రాపాకకు చెందిన పతివాడ సింహాచలం కుటుంబానికి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంఎల్‌సి కొణిదెల నాగబాబు రూ.5లక్షల చెక్కును అందజేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ చెక్కును అందజేశారు. ప్రమాదంలో మృతి చెందిన సంహాచలం తల్లికి ఈ ప్రమాదబీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, నియోజకవర్గం ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహన్‌రావు, జిల్లా జాయింట్ సెక్రటరీ కొంచాడ చిన్నంనాయుడు, మండల అధ్యక్షులు యలకల రమణ పాల్గొన్నారు.

యంత్ర పనితీరును పరిశీలిస్తున్న అధికారులు

యంత్రాల పనితీరు పరిశీలన

ప్రజాశక్తి- సోంపేట

మండలంలోని జంట గ్రామాలైన జింకిభద్ర, బింకిలి గ్రామాల్లో ఉద్యాన పంటల సాగుకు వాడుతున్న కలుపు తీత యంత్రాలు (పవర్ వీడర్) పని తీరును వ్యవసాయ యాంత్రీకరణ నిపుణులు, జిల్లా ఆగ్రోస్ సంస్థ మేనేజర్ హనుమంతు కూర్మారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రతలో ఉద్యాన పంటలు సాగుచేస్తున్న జంట గ్రామాల్లో కూరగాయల పంటల్లో కలుపు నివారణకు పవర్ వీడర్స్ ఎంతగానో అవసరమన్నారు. ఇటీవల కాలంలో కూలీల కొరత అధిగమించేందుకు అనుకూలంగా ఉండే యంత్రాల వాడకం అనివార్యమని అభిప్రాయపడ్డారు. అయితే యంత్రాల తయారీదారులు కొనుగోలు అనంతరం సేవల విషయంలో సమస్యలు ఉన్నాయని రైతులు తెలపడంతో యంత్రాల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు జె.మౌనిక పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

ఇచ్ఛాపురం : గత నెల 26న కంచిలి మండలం చిల్లపుట్టుగలో విద్యుదాఘాతంతో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు విశాఖపట్నంలోని విద్యుత్‌శాఖ డైరెక్టర్ ఆపరేషన్స్ టి.వి.సూర్యప్రకాష్‌ని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి పరిహారం మంజూరు చేస్తామన్నారని శ్యామ్‌ప్రసాద్ రెడ్డి తెలిపారు.

మంత్రి పరామర్శ

కోటబొమ్మాళి: మండలంలోని టిడిపి వెలమల కామేశ్వరరావు మాతృమూర్తి, మాజీ ఎంపిపి వెలమల విజయలక్ష్మి అత్త, సరియాపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ వెలమల అన్నపూర్ణమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వ్యవసాయశాక మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మృతురాలి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. ముందుగా అన్నపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తర్ర రామకృష్ణ పాల్గొన్నారు.

రేవతీపతికి నివాళి

టెక్కలి : టెక్కలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొర్ల రేవతీపతి వర్ధంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. స్థానిక తొలుసురుపల్లి కూడలి వద్ద ఏర్పాటు చేసిన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా రేవతీపతి సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొర్ల భారతి, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, హనుమంతు ఉదయ్‌భాస్కర్, సతీష్, కొర్ల అనిల్‌కుమార్, విజయలక్ష్మి, చిగిలిపల్లి శ్రీనివాసరావు, కె.స్వాతి, శిరీష, స్రవంతి. అనూష పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

లావేరు: మండలంలోని చినమురపాకకు చెందిన వైసిపి కార్యకర్త మజ్జి వెంకటప్పడు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడడంతో ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెట్టవలసకు చెందిన వైసిపి నాయకుడు మీసాల దాలినాయుడు కుమారుడు లక్ష్మణరావు అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకుని ఆకుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈయనతో వైసిపి మండల అధ్యక్షుడు దన్నాన రాజీనాయుడు, జెడ్‌పిటిసి మీసాల సీతంనాయుడు, కె. రామారావు, ఎం.నారాయణరావు, ఎం. రమణ, రామారావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొత్తపాలెంలో యోగా శిబిరం

కవిటి: మండలంలోని కొత్తపాలెంలో మంగళవారం ఉదయం 6 గంటలకు యోగా శిబిరం నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఒ విశ్వేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం కొత్తపాలెం తీరంలో పరిశీలించి మత్స్యకారులతో మాట్లాడారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటున్న ఈ యోగా శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఒ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ అబ్దుల్‌ఖాన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, డిజిటల్ అసిస్టెంట్ పొల్లాయి అశోక్ పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ

కవిటి: మండలంలోని బి.జి.పుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరం సోమవారంతో ముగిసింది. సుమారు నెలరోజుల నిర్వహించిన ఈ శిక్షణలో పలువురు విద్యార్థులు క్రీడల్లో తర్ఫీదు పొందారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వీరభద్రరావు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని క్రీడా శిక్షకుడు బల్లెడ రమేష్ విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఉపాధ్యాయులు పొందల ప్రసాద్, జోష్ణ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి- బూర్జ

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దపేట సచివాలయం వద్ద రైతులకు రాయితీపై విత్తనాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలో వరి విస్తీర్ణం 11,500 ఎకరాలు కాగా 2300 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని ఎఒ ఎన్ శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటివరకూ మండలానికి 347 క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయన్నారు. వాటిలో స్వర్ణ, సాంబ మసూరి, ఎంటియు 1061, ఎంటియు 1064, బిపిటి 3281, ఎంటియు 1121, ఎంటియు 1224, ఆర్‌జిఎల్ 2537 రకాలు మండలంలో అన్నీ రైతు సేవా కేంద్రాలకు వచ్చాయన్నారు. రైతులు ఆధార్ కార్డ్ తీసుకోని రైతు సేవా కేంద్రం వద్ద గల గ్రామ వ్యవసాయ సహాయకుని కలిస్తే నమోదు చేసి విత్తనాలు అందజేస్తారని తెలిపారు. సాంబ

విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

మసూరి 25 కిలోల విత్తనానికి రైతు రూ.825, ఎంటియు 1224 రకానికి రూ.800 కాగా మిగిలిన అన్ని రకాలకి 30 కిలోల బస్తాకి రూ.960 రైతు వాటా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, టిడిపి మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు సీతారాం బాబు నాయుడు, కన్నంనాయుడు, టిడిపి బిసిసెల్ అధ్యక్షులు మామిడి దుర్గారావు, వాసుదేవరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిషనర్ తదితరులు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇంటింటికి యోగాంధ్ర పోస్టర్‌ను సోమవారం విడుదల చేసి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో యోగా తప్పనిసరి చేయాలని అన్నారు. స్థానిక కిమ్స్ వైద్యులు డాక్టర్ సోమేశ్వరరావు, వారి బృందం అందించిన సహకారంతో పోస్టర్‌ను విడుదల చేశామని, యోగాపై అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. స్థానిక 80 అడుగుల రోడ్డులో ప్రతి రోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కిమ్స్ సిబ్బంది, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని గ్రంథాలయాధికారి కె.అనిత అన్నారు. బలగ హడ్కో కాలనీలో గల శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో ఆసనాలు, సూర్య నమస్కారాలు చేయించి వాటి ప్రాముఖ్యతను ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

బూర్జ: మండల కేంద్రంలో కొనసాగుతున్న యోగా శిక్షణా కార్యక్రమంలో భాగంగా 13వ రోజు సోమవారం ఆయుష్ డాక్టర్ మంగమ్మ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రామానికి చెందిన ఉపాధిహామీ పనిదారులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రహదారి పనులకు చర్యలు

ప్రజాశక్తి- కొత్తూరు

అలికాం-బత్తిలి రోడ్డుని గ్రామీణ బ్యాంకు వద్ద రోడ్డు నిర్మాణ పనులకు చర్యలు చేపడతామని ఆర్అండ్‌బి జెఇ గోపాల్ తెలిపారు. ఈ మేరకు సోమవారం గోతులమైన రోడ్డును సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు నెలల క్రితం రూ.26 లక్షలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా కొలతలు వేసి 50 మీటర్లు పొడవతో 15 అడుగులు వెడల్పుతో సిమెంట్ రహదారి వేసేందుకు చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు ఆయనను కోరారు. ఈయనతో పాటు టిడిపి నాయకులు మాతల గాంధీ, గోగుల వరప్రసాదరావు నాయుడు, దారపు రామకృష్ణ, ముగిలి కృష్ణారావు, కర్రెన్న, రామారావు ఉన్నారు. కాగా, సమీపంలో ఇరువైపుల కాలువల నిర్మాణం లేకపోవడంతో మురుగునీరు వెళ్లేందుకు దారి లేక రహదారిపై

గోతులను పరిశీలిస్తున్న జెఇ గోపాల్

నిలిచిపోయి గోతులమయ్యాయి. దీంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. రోడ్డు నిర్మించాలని స్థానికులతో కలిసి సిపిఎం ఆధ్వర్యాన ధర్నాలు, రాస్తారోకోలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. గత ప్రభుత్వం నిరసనకారులపైన కేసులు కూడా నమోదు చేశారు. కూటమి ప్రభుత్వం ధర్నాలకు, ఆందోళనకు స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది.

రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

వైద్య శిబిరం విజయవంతం

టెక్కలి : మండలంలోని జగన్నాథపురంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామానికి చెందిన మెడికల్ పిజి విద్యార్థి సింగుపురం మోతీలాల్ ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. మోతీలాల్ సంస్మరణార్థం ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మోతీలాల్ మిత్రులు డాక్టర్ సతీష్ ఆధ్వర్యాన వైద్య శిబిరం చేపట్టి రోగులకు ఉచితంగా మందులు ఆందజేశారు. తమ మిత్రుడు జ్ఞాపకార్థం ఈ శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ సతీష్ తెలిపారు. ఆనంతరం మోతీలాల్ సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో లఖిదాసుపురం, నర్సింగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చిలుకు కృష్ణారావు, ఉత్తరకవాటం గణపతిరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మోదుగువలస గణపతిరావు, నర్సింగపల్లి మాజీ సర్పంచ్ పోలాకి షణ్ముఖరావు, రట్టి కామరాజు, తిరుపతిరావు, సింగుపురం ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున సిబ్బంది

'గురుకుల' ప్రిన్సిపాల్‌గా పద్మావతి

పాతపట్నం: పాతపట్నం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్‌లో ఉద్యోగోన్నతి లభించింది. ఈమె విజయనగరం జిల్లా వంగర గురుకుల కళాశాలలో మ్యాథ్స్ జెఎల్‌గా పనిచేసి ఉద్యోగోన్నతిపై ప్రిన్సిపాల్‌గా ఇక్కడకు వచ్చారు. కళాశాల సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

వంట సమయంలో అప్రమత్తం

ఇచ్ఛాపురం: వంట చేసేటప్పుడు కార్మికులు అప్రమత్తంగా ఉండాలని ఎంఇఒలు అప్పారావు, విశ్వనాథం సూచించారు. స్థానిక మున్సిపల్ బాలికల హైస్కూల్‌లో వంట కార్మికులకు సోమవారం ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో 69 స్కూల్ నుంచి వంట కార్మికులు, సహాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంట రుచిగా ఎలా వంట చేయాలో తెలియజేశారు. పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేయాలన్నారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటరమణ, శిక్షణ ఇన్‌చార్జి కె.అప్పలనర్సమ్మ పాల్గొన్నారు.

తాళ్లవలసలో ఇంటింటా కుళాయి సర్వే

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని తాళ్లవలస పంచాయతీలోని సుభద్రాపురం, రావివలస గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.90 లక్షల వ్యయంతో ఇంటింటికి తాగునీరు కొళాయి ఏర్పాటులో భాగంగా సోమవారం సంబంధిత అధికారులు, తాళ్లవలస మాజీ సర్పంచ్ ముప్పిడి మురళీమోహన్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. దీంతో పాటు సుభద్రాపురం, రావివలస గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటుకు పైపులైన్ సెక్షన్ చేసినట్లు గ్రామీణ నీటి సరఫరా జెఇ మీసాల మణికంఠ తెలిపారు. పథకం పనులు పూర్తయితే గ్రామాల్లో తాగునీరు సమస్య రాదన్నారు. ఈయనతో

సర్వే నిర్వహిస్తున్న అధికారులు, మాజీ సర్పంచ్ తదితరులు

సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ భారత్, జనసేన నాయకులు కోటి, అసిరినాయుడు, సురేష్ తదితరులున్నారు.

అవార్డు అందుకుంటున్న కళాకారులు

నృత్య కళాకారులకు అవార్డు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

స్థానిక స్వేచ్ఛా నృత్య తరంగిణి కూచిపూడి భరతనాట్యం జానపద నాట్య శిక్షణాలయం నాట్య కళాకారులు సాయి నటరాజ ఆర్ట్స్ అకాడమీ తిరుపతి ఆధ్వర్యాన తమిళనాడు రామేశ్వరంలో నృత్యంజలి మ్యూజిక్ అండ్ డాన్స్ ఫెస్టివల్ నాట్య ప్రదర్శనలు సోమవారం నిర్వహించారు. ఇందులో స్వేచ్ఛా నృత్య తరంగిణి నాట్య కళాకారులు నాట్యశిశ అవార్డు అందుకున్నారు. నాట్య గురువు మంగి దివ్య, నాట్య కళాకారులు సిహెచ్.భూమిక. డి.జోషిక, పి.శరణ్య, అస్మిత పూరి, ఇ.సంజన, బి.జోష్న, డి.యశోద, భవ్యశ్రీ, జి.దేవిశ్రీ, మల్లిక పాల్గొన్నారు. నాట్యశివ అవార్డును ప్రోగ్రాం ఆర్గనైజర్ శరత్ చంద్ర అందజేశారు. కళాకారులను అకాడమీ అధ్యక్షులు కె.గోవిందరావు, కోశాధికారి మంగి దలమ్మ అభినందించారు.

ముందస్తు ప్రణాళికతో అధిక దిగుబడులు

ఆమదాలవలస: ఖరీఫ్‌లో ముందస్తు ప్రణాళికలతో అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త జ్యోతిబసు అన్నారు. సోమవారం మండలంలోని రొట్టవలసలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ ఖరీఫ్ సన్నద్ధతపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అందుతున్న సేవలను సాంకేతిక పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త జ్యోతిబసు మాట్లాడుతూ రైతులు విత్తనాలు, ఎరువులు, నేలసారం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్‌సాగు కాలనీకి సన్నద్ధమవ్వాలన్నారు. విశ్వ విద్యాలయం ద్వారా అందిస్తున్న విత్తన రకాలను రైతులు వేసుకోవడం మంచిదని ఇతర పంటలను కూడా మంచి యాజమాన్య విధానాల ద్వారా సాగు చేపడితే లాభాలను ఆశించవచ్చని తెలిపారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన పశుగ్రాసల సాగు, పశుపోషణ, కోళ్ల పెంపకం, చేపల పెంపకం, కూరగాయల సాగువలన రైతుకు అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. వాణిజ్య

సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ శైలజ

వ్యవసాయ పరిశోధన స్థానం రాజమండ్రి శాస్త్రవేత్త డాక్టర్ శైలజ పంటల్లో సమగ్ర యాజమాన్య విధానాలు, వ్యవసాయ పరిశోధన విధానాలను వివరించారు. లింగాకార్షక బుట్టల ప్రాముఖ్యత, చీడపీడల నివారణ చర్యలను వివరించారు. వరిలో ఆశించే చీడ పీడలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షులు తాడేల రాజరావు, వ్యవసాయ అధికారి బొడ్డేపల్లి పద్మనాభం, ఎఇఒ రాము, సహాయకులు భగవత్, మండల వ్యవసాయ అనుబంధ రంగాల సహాయకులు పాల్గొన్నారు.

అంధకారంలో మున్సిపాలిటీ

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘంలోని పలు వార్డుల్లో వీధి దీపాలు వెలగక అంధకారం రాజ్యమేలుతుందని పలువురు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘంలోని ఒకటవ వార్డు పరిధిలోని పార్వతీశంపేటలో వీధి దీపాలు వెలగక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు చెబుతున్నారు. ఇటీవలే రహదారి పక్కన రోడ్డుపై నిలిచిపోతున్న నీటి కోసం కాలువ తీసిన గోతిలో చీకటి కారణంగానే పికప్ వాహనం దిగబడి పోయిందని స్థానికులు వాపోతున్నారు. చీకటి పడితే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘంలోని 23 వార్డుల్లో చాలాచోట్ల అక్కడక్కడ వీధి దీపాలు వెలగక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు చెబుతున్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా విషసర్పాలు

పార్వతీశంపేట రహదారి వద్ద అంధకారం

సంచరిస్తున్నాయని, చీకటి కారణంగా జరగరానిది జరిగితే తమ పరిస్థితి ఏమిటని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పురపాలక సంఘం అధికారులు వెలగని వీధి దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని పలువురు ముక్త కంఠంతో కోరుతున్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శ్రీరాములు నాయుడు

ప్రజాశక్తి- బూర్జ

మరో వారం రోజుల్లో మజ్జి శ్రీరాములు నాయుడు ఆముదాలవలస మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. సోమవారం మండలం పెద్దపేటలో టైలరింగ్ శిక్షణా తరగతులను ప్రారంభించేందుకు వచ్చిన సందర్భంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు శ్రీరాములు నాయుడిని పరిచయం చేసిన రవికుమార్, శ్రీరాములు నాయుడు టిడిపి ప్రారంభం నుంచే పార్టీపై విశ్వాసంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ ఈ బాధ్యతను అప్పగించిందని పేర్కొన్నారు. శ్రీరాములు నాయుడు బూర్జ మండలం అన్నంపేట గ్రామానికి చెందిన బిసి నాయకుడు కావడం,

శ్రీరాములునాయుడును అభినందిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ఆయనకు ఈ బాధ్యత రావడం స్థానిక ప్రజలకు గర్వకారణమన్నారు. మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు వావిలపల్లి సీతారాం బాబు నాయుడు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

తైక్వాండోలో నిఖిలప్రియకు గోల్డ్ మెడల్

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని అక్కులపేటకు చెందిన బెండి నిఖిల ప్రియ తైక్వాండో పోటీల్లో సత్తా చాటింది. ఒడిశా రాష్ట్రం కటక్‌లో జరిగిన 9వ జాతీయ తైక్వాండో పోటీల్లో అండర్-14 విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించింది. తైక్వాండో క్రీడను గురువు నాగమణి వద్ద అభ్యసించారు. గడచిన రెండు సంవత్సరాలుగా పట్టణంలోని కాలేజీ గ్రౌండ్‌లో శిక్షణ తీసుకున్నారు. గతంలో తిరుపతిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోటీల్లో ఆమె పాల్గొన్నారు. గతంలో జరిగిన పలు పోటీల్లో పాల్గొన్న ఆమెకు సిల్వర్ బ్రాంజ్ పతకాలు వరించాయి. ఈమె తల్లిదండ్రులు బెండి మన్మథరావు, సుహాషిణి ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో ఘనత సాధించిన నిఖిల ప్రియకు అక్కులపేట శ్రీనివాసాచార్యుల పేట గ్రామ సర్పంచ్‌లు బొడ్డేపల్లి వసుమతి, గౌరీపతి, ఎంపిటిసి ప్రతినిధి బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, గ్రామస్తులు, కుటుంబసభ్యులు అభినందనలు తెలిపారు.

గోల్డ్ మెడల్ సాధించిన నిఖిలప్రియ

జాతీయ నాయకుల చిత్రపటాల ప్రదర్శన

లావేరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా జాతీయ నాయకుల తైలవర్ణ చిత్రాలను విద్యార్థులతో ప్రదర్శన చేయించారు. గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు ప్రతి నాయకుని జీవిత చరిత్ర చెబుతూ స్వాతంత్రం కోసం వారు చేసిన త్యాగాలను విద్యార్థులకు వివరించారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్, లాల్ బహదూర్ శాస్త్రి, సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర తిలక్, డాక్టర్ అంబేద్కర్‌తో పాటు మరో 20 తైలవర్ణ చిత్రాలను ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమంలో సహాయకుడు వీరభద్రుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు డయల్ యువర్ డిఎం

పలాస: ఆర్‌టిసి డిపో పరిధిలో బుధవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఆర్. సీతారామనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పలాస నుంచి భద్రాచలం, పలాస నుంచి విజయవాడ తిరిగే ప్రయాణికుల నిమిత్తం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా ప్రాంతాల్ల ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు తమ సమస్యలు, సలహాలు 9959225610 నంబరుకు ఫోన్ చేయాలని కోరారు.

పాస్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

పలాస డిపో పరిధిలో బస్‌పాస్‌ల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మేనేజర్ తెలిపారు. ఆధార్ కార్డు, పదో తరగతి మార్కుల కాఫీ, ప్రస్తుతం చదువు తున్న స్కూల్, కళాశాల ధ్రువపత్రం, ఫొటో, బస్ ఆన్‌లైన్ అప్లికేషన్‌కు ఆవరణ కేంద్రం వద్దకు రావాలని కోరారు.